స్కెచ్

# నెం. 444

శ్రీ సత్యమ్

నా స్టేషన్ కూడలి. నెం 444, గవరయ్య టవర్ క్రింద దీపస్తంభంలా నిలబడి వున్నాడు!

అరేయ్ రిక్షా! ఆపరా!!

... ...

"ఆపకేంరా!" "లం ..."!

"అదేందిబాబూ తప్పుచేస్తే చట్టం ప్రకారం శిక్షించండి. అంతేగాని మీ ఇష్టం వచ్చినట్టు తిట్టే బాగుండదండి!"

"ఏంరోయ్, మా పొగరెక్కిపోయిందే! ఏం నీ వేషమా? గవర్నరువా ఏం?"

"ఏంబాబూ గవర్నరయితే కాని గౌరవం చేసి మాట్లాడరన్నమాట! తిట్టేకొంతకు ఇపిలించేసినట్టు ..."

"ఆపవోయ్ నీ వుపన్యాసం! తమ్ముడికి కొరగాని వెధవ్వి నువ్వు కూడా మాట్లాడేవాడివే"

"మనిషి గౌరవానికి డబ్బుతో సంబంధం చాలా వుందండి! రిక్షా లాక్కున్నంతమాత్రంచేత నన్ను తిట్టడానికి మీకేం అధికారం వుంది!"

"నోర్మూయ్‌రా ..."

"ఏం బాబూ భగవంతుడిచ్చిన నోరున్నదిగదా అని మీ ఇష్టం వచ్చినట్లు మాటాడేస్తున్నారు.. అంతకీ నే చేసిన తప్పేముంది బాబూ!"

"రిక్షాలో ఇద్దర్నెక్కించుకొని నే చేసిన తప్పేముంది బాబూ అంటావేమిరా గుడ్డినా పద, ముందు స్టేషనుకు నడు"

"బాబూ నేనుచేసింది తప్పుకాదు. రిక్షా లాక్కొని వస్తున్నాను. ఆ యమ్మకి మూర్ఛలొచ్చిందట. దారిలో పడిపోయింది. ధర్మాసుపత్రికి తీసుకుపోతున్నాను రెండో మనిషి దయగలిగి కొంచెం సాయం చేస్తావంది"

"తప్పించుకుంటానికి ఏదైనా చూస్తావు పద స్టేషనుకి!"

"బాబూ బాధతో కొట్టుకుంటున్న మనిషిని చూసి అలా మాట్లాడుతున్నారా. మీ కనికరంలేదా దయచేసి విడిచిపెట్టండి."

"అదేం దొబ్బను. ముందు స్టేషనుకి నడు"

"అలాగయితే బాబయ్యా ఈ మడిషిని ఆసుపత్రిలో దించి స్టేషనుకి వస్తాను. కరుణించండి 'ఒక ప్రాణిని రక్షించండి!"

"అవును పోలీసు బాబూ—ఆ మాత్రం సాయం చేయండి మీకు పుణ్యం వుంటుంది"

"అదేం వీల్లేదండి ఏదేమైనా చట్టప్రకారం వీడు చేసింది నేరమే. కనుక స్టేషనుకు రావలసిందే"

"అదేమిటి బాబూ బాధపడుతున్న మడిసిని ఇక్కడా చూస్తూకూడా మీ రలా మాట్లాడతారు ఆ అంతగా మీ మామూలేమన్నా వుంటే చెప్పండి!"

"సరే ఈ రూపాయి తీసుకోండి. దానికింత రాద్ధాంత మెందుకు!"

"సరే పోనియ్యండి ఆపదలో వున్నాను!— పోనియ్యిరా రిక్షా. ఉమ్మన్ని పోనీ"

పట్టుకొని కేసుపెట్టరని మారాలు కనుక పేర్లు చెప్పండి."

"అసలు మేం ఇద్దరం ఎక్కిందే మా పేర్లు చెప్పమంటే ఎలా చేస్తాం. రుజువేమిటి"

"రుజువులు మా కనవసరం బాబూ పేర్లయినా చెప్పండి లేక పోతే సైకిల్ యిక్కడపెట్టి అవతల స్టేషనకు వచ్చి తీసుకపోండి"

"పేర్లు చెప్పటానికి మేం చేసిన తప్పేమీ లేదు సైకిల్ పెట్టి తరువాత సంపాయిషీ చెప్పుకోటానికి అవతల అర్జంటుగా పోవాలి! ఎలా!"

"ఏమో అదంతా నాకేం తెలుసు"

"సరేం దానికేం గాని నీమామూలే లేకన్నా వుంటే చెప్పు!"

"అది కేవలా చెప్పేదండి""

"సరే ఈ అర్ధరూపాయి తీసుకో. ఉమ్మన్ని పోనీ"

వాన్ని ఆస్పిటల్‌లో జాగ్రత్తగా దించు!

★

(ఇద్దరు విద్యార్థులు మాట్లాడుకుంటూ పోతుంటారు ఒకనిచేతిలో సైకిల్ వుంటుంది వారిద్దరినిచూచి గవరయ్య కేకవేస్తాడు)

"ఏమయ్యోయ్ ఆగండి!"

" .. ... .. "

"ఏమయ్యోయ్! మిమ్మల్నే!"

"ఎవర్ని మమ్మల్నా"

"మిమ్మల్నే. దయచేసి మీపేర్లు చెప్పండి!"

"ఎందుకు?

"ఎందుకేమిటి. మీమీద డబుల్ రైడింగ్ కేసు"!

"అదేమిటయ్యా నీకేంమతిపోలేదు కదా. మేమిద్దరం నడుస్తుంటే డబుల్ రైడింగ్ అంటావేమిటి!"

"అదంతేనండి, మీ రిద్దరూ ప్రస్తుతం నడుస్తూ పోతున్నారు. అల్లంతదూరంలో నన్ను చూసి సైకిల్ పైనుండి దిగారు. అది నేను గమనించాను కనుక ఎంతదూరంలోనైనా ఇద్దరు సైకిల్‌పై ఎక్కినట్లు కనపడితే

"ఏమోయ్, ఎంత పొద్దో ఉంటేమిటి అప్పుడే నిద్రోతున్నావు.

"ఎంతపొద్దోయేదేవిటి, పదకొండు గంటలేరో అయింది అయినా ఇంత రాత్రిదాకా ఎక్కడ తిరిగేలావు"

"ఎక్కడకేమిటి? ఈ వేళ సినిమాకాద మా సందడి - వుంటే జనాన్ని సర్దటానికి వెళ్ళి సినిమా చూసొచ్చాను

"అంతేలే నీకంటె చూసొస్తావు కాని నన్నెన్నడైనా తీసుకెళ్ళినావంట! అదేంరోగం మీ కేకు"

"సరే అవి గతికేగాని ముందు బువ్వపెట్టు"

(వడ్డిస్తూ) "ఏ మాత్రం సంపాయింకావ్ ఈ రోజు"

"ఏమాత్రం ఏమిటి, పొద్దున్నుండి రిక్షావాళ్ళకగ్గిర విదు, ముష్టెత్తుకుంటే వాళ్ళకద్ద రెండు, సినిమా హాలుదగ్గర జనాన్ని సర్దుతున్నట్లు నటిస్తూ బ్లాకుగా టిక్కెట్లమ్మిన బాపతు అణాలు, ఇంకా చిల్లరగాళ్ళవి మొత్తం ఇరవై రూపాయలు అందులో మన వాటా అయిదు మిగతా దొరగారికి."

"ఆ దొరగారికి ఏంరోగం అంట వారికి వాటాయిక్కపోతేనేం"

"అలా అనకూడదోయ్ ఆయనకివ్వకపోతే మనకామాత్రంకూడా సిట్టవ్. అసలేజీతం అస్తోవిస్తు"

"సర్లే, నాకెందుకు"

[ఏ ఒక్కరినీ గురించికాదు]



కనకదుర్గ గుడివద్ద రాధామాధవం

## స్వీకారం

**మాతృశ్రీ**

రచయిత

శ్రీ ఊటు వెంకారెడ్డి

వెల రు. 0-12-0.

ప్రతులకు రచయిత పేరిట వారిళ్ళ, కోవూరు తాలూకా, నెల్లూరు జిల్లా అని వ్రాయాలి

*

**The Transition from Feudalism To Capitalism**

(A Simposium)

Price Rs 1 75

A Sanskriti publication

Books available at:

People's Book-House

Patna—4




ప్రపంచమంతా ప్రఖ్యాతి గాంచిన

డన్‌లప్ వారి

పరుపులు, దిండ్లు, కుర్చీ సీటులు వగైరా

వకలవిధముల వుపయోగపడుటకు, మన్నికకు పేరుపొందిన స్టీల్ మాష్టరువారి కుర్చీలు, టేబుల్స్ వగైరాలు మావద్ద దొరకును

స్టాకిస్టు: ప్రభాత్ ఏజెన్సీస్,

ప్రొప్రయిటరు: మాతెంపాటి శ్రీరాములు, గవర్నరుపేట, విజయవాడ - 2

కృష్ణాపుష్కరం ప్రదర్శనశాలలో 333,378 స్టాల్సుకు

తప్పక దయచేయండి

ఆ కుటుంబములో అందరూ

మెచ్చుకుంటున్నారు ..




కృష్ణాదుస్తులు బిన్నీ మొదలైన ప్రఖ్యాత మిల్లుబట్టలతో, ఉత్తమ పనితనము, నవీనఫ్యాషన్లలో తయారుచేయబడినవి.

★

అన్నిచోట్ల స్టాకిస్టులు కావలెను!

కృష్ణా డ్రెస్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెని

మచిలీపట్నం